ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -322 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం 24 ఫిబ్రవరి 2025



## దాయాదిపై భారత్ ఘన విజయం

**కోహ్లీ శతకం..**
**ఆరు వికెట్ల తేడాతో విక్టరీ**
**విరాట్ శతకంపై ఉత్కంఠ**
**రాణించిన శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ పాక్ నాకౌట్**
**ఆశలు గల్లంతు చాంపియన్స్ ట్రోఫీలో సెమీస్‌కు చేరువలో**
**టీమిండియా దేశవ్యాప్తంగా అభిమానుల సంబరాలు?**

2లో

అమరావతి, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్) : దుబాయ్ వేదికగా జరిగిన దాయాదుల పోరులో టీమిండియా ఘన విజయం సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించింది. 2017 నాటి ఫైనల్లో పాక్ చేతిలో ఎదురైన పరాభావానికి ప్రతీకారం తీర్చుకుంది. చాన్నాళ్ల తరావత కింగ్ కోహ్లీ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. తన కెరీర్‌లో 51వ సెంచరీ సాధించాడు. కోహ్లీకి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. తాజా గెలుపుతో భారత్ సెమీస్ అవకాశాలు ఖరారయ్యాయి. వరుస ఓటములతో పాక్ నాకౌట్ ఆశలు గల్లంతయ్యాయి.

## ప్రజావాణి వినిపిద్దాం

**జనసేన శాసనసభాపక్ష సమావేశం నిర్వహించిన పవన్ కల్యాణ్**
**నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**
**సభలో అనుసరించాల్సిన విధివిధానాలపై పవన్ సమావేశం**
**హాజరైన జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

అమరావతి, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్) : నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాన్ని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. జనసేన శాసనసభాపక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల స్వాగతోపన్యాసం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్, మంత్రి దుర్గేష్ చట్ట సభల్లో తమ అనుభవాలు పంచుకున్నారు



# చర్చలకు వేళాయె

## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

**ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**
**రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలందరూ సభకు రావాలన్న స్పీకర్ అయ్యన్న**
**ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని వెల్లడి**




అమరావతి, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్) : ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు (ఫిబ్రవరి 24) తెరలేవనుంది. ఈ నేపథ్యంలో, అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే సందర్శకులను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించబోరని వెల్లడించారు.




## శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పించిన మంత్రి ఆనం,ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



2లో

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం... ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది

**ఎస్ఎల్బీసీ టన్నెల్ లో**
**14వ కి.మీ వద్ద ప్రమాదం**
**కూలిన టన్నెల్ పైకప్పు...**
**చిక్కుకుపోయిన 8 మంది**
**ముమ్మరంగా సహాయక చర్యలు...**
**అయినా కనిపించని పురోగతి**



2లో

# ప్రశాంతంగా గ్రూప్-2 మెయిన్స్

**పరీక్షలకు 92 శాతం మంది హాజరు**
**ఏపీ చరిత్రలో 'వీర తెలంగాణ'పై ప్రశ్న**
**ప్రాథమిక 'కీ' విడుదల చేసిన ఏపీపీఎస్సీ**
**ఈ నెల 27 వరకూ అభ్యంతరాల స్వీకరణ**

అమరావతి, ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్) : గందరగోళ వాతావరణంతో తీవ్ర ఉత్కంఠ రేపిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. గత రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో పరీక్షలకు ఎక్కువమంది హాజరవుతారా అనే సందేహం తలెత్తింది. అయితే, ఏకంగా 92శాతం మంది హాజరై పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆందోళనలు జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులు తీవ్రస్థాయిలో సన్నద్ధం కాగా పేపర్లు సులభంగా వచ్చాయి. సబ్జెక్టుల్లో మరీ లోతుగా వెళ్లకుండా చాలావరకు ప్రశ్నలను ప్రాథమిక అంశాల(బేసిక్స్)పైనే ఇచ్చారు. గతంలో ప్రకటనలు (స్టేట్‌మెంట్లు) ఇచ్చి వాటిలో సరైనవి గుర్తించడం లాంటి ప్రశ్నలు అధికంగా ఉండేవి. కానీ, ఈసారి మాత్రం నేరుగా సమాధానం అడిగిన ప్రశ్నలు ఎక్కువగా రావడంతోమిగతా2లో...



# నా సోషల్ మీడియా ఖాతాలు మహిళలకు అప్పగిస్తా

**మార్చి 8న మహిళా విజేతలు తమఅనుభవాలను చాటిచెప్పాలి**
**కృత్రిమ మేధలో భారత్ మరింతఎదగాలి**
**గిరిజన భాషలసంరక్షణలో ఆదిలాబాద్‌ఉపాధ్యాయుడి కృషి ప్రశంసనీయం**
**మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్) : మహిళల సాటిలేని స్ఫూర్తిని వేడుక చేసుకోవాలని, గౌరవించాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పిలుపు ఇచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లోని మహిళా విజేతలకు తన వివిధ సోషల్ మీడియా ఖాతాలను తాను అప్పగించగలనని ప్రధాని మోడీ వెల్లడించారు. తన నెలవారీ 'మన్ కీ బాత్'లో మోడీ మాట్లాడుతూ, విజేతలైన ఆ మహిళలు తమ కృషి, అనుభవం గురించి తన సోషల్ మీడియా ఖాతాల్లో వివరించగలరని తెలిపారు.

మిగతాది 2లో...

# శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో

# ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పించిన మంత్రి ఆనం,ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి





శ్రీశైలం, ఫిబ్రవరి 23, రిపబ్లిక్ న్యూస్ :-
శ్రీశైల క్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారుఈ పవిత్ర సందర్భంలో మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల మంగళకాంక్షల మధ్య స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంది అని తెలిపారు.రోజు వేలాది మంది భక్తులు



స్వామి వారిని దర్శించుకుంటున్నారు ఎక్కడ ఎవరికి కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్త లు తీసుకున్నాము. భక్తులు స్వామి వారిని ప్రశాంతంగా దర్శించుకునేదుకు అన్ని ఏర్పాట్లు చేశాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అజాద్ ఆలయ ఈవో శ్రీనివాసరావు , అర్చకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రశాంతంగా గ్రూప్-2 మెయిన్స్

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు సమయం కూడా సరిపోయింది. ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, భారత రాజ్యాంగంపై ఉదయం జరిగిన పేపర్-1 సులభంగానే ఉందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. చరిత్రలో చాలా సులభమైన ప్రశ్నలు ఇచ్చారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం జరిగిన జరిగిన ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ పేపర్-2 కూడా పెద్ద కష్టంగా లేదని అభ్యర్థులు వెల్లడించారు. పేపర్లు సులభంగా రావడంతో కటాఫ్ మార్కులు భారీగా పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రశ్నలు సులభంగా ఇవ్వడంపై కొందరు అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివి, గ్రూప్-2కు సన్నద్ధమయ్యామని, పేపరు చూస్తే కొద్దికాలం నుంచి చదివినవారు కూడా ఎక్కువ ప్రశ్నలకు సరైన సమాధానాలు రాసే స్థాయిలో ఉందని వాపోతున్నారు. ఇదే గ్రూప్-2 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం అత్యంత కఠినంగా వచ్చింది.

## చర్చలకు వేళాయె

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను ఆదేశించారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ ను, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్ ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేడు పరిశీలించారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం...

### ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి.
కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు. ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

## దుబాయిలో లోకేశ్.. జై షాతో భేటీ

### తనయుడితో కలిసి క్రికెట్ మ్యాచ్ వీక్షించిన మంత్రి






అమరావతి, ఫిబ్రవరి 23
ఏపీలో క్రికెట్ క్రీడాభివృద్ధికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జై షాతో చర్చించినట్లు మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి లోకేశ్ ఆదివారం దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ జై షాతో లోకేశ్ కొద్దిసేపు భేటీ అయ్యారు. ఏపీలో క్రికెట్ క్రీడాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు లోకేశ్ పేర్కొన్నారు.

# దాయాదిపై భారత్ ఘన విజయం




**ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్ పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో నేడు జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది.దుబాయ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది. టీమిండియా ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచిన కోహ్లీ 111 బంతుల్లో సరిగ్గా 100 పరుగులు చేశాడు. కోహ్లీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు ఉన్నాయి. విన్నింగ్ షాట్ ఫోర్ కొట్టిన కోహ్లీ అటు సెంచరీ పూర్తి చేసుకోవడమే కాకుండా, ఇటు జట్టుకు విజయాన్ని అందించాడు. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కాగా, పాకిస్థాన్ పై నాలుగోది. అంతకుముందు, కెప్టెన్ రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 20 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 46, శ్రేయాస్ అయ్యర్ 56 పరుగులు చేశారు. హార్దిక్ పాండ్యా 8 పరుగులకే వెనుదిరిగినా... అక్షర్ పటేల్ (3 నాటౌట్) తో కలిసి కోహ్లీ మిగతా పని పూర్తి చేశాడు. పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్ 1, కుష్ దిల్ షా 1 వికెట్ తీశారు. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ దశలో టీమిండియాకు ఇది వరుసగా రెండో విజయం కాగా... పాకిస్థాన్ కు వరుసగా రెండో ఓటమి. ఈ ఓటమితో పాక్ సెమీస్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. గ్రూప్-ఏలో తాను ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలతో టీమిండియా టాప్ లో ఉంది. పాక్ అట్టడుగున ఉంది. రెండో స్థానంలో న్యూజిలాండ్, మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉన్నాయి. టీమిండియా తన చివరి లీగ్ మ్యాచ్ ను న్యూజిలాండ్ తో మార్చి 2న ఆడనుంది.

# శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు

**ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకుం**
**డ్రోన్ కెమెరాల వినియోగం**
**ట్రాఫిక్ నియంత్రణకు 20 బ్లూ కోట్స్**
**వాహనాలు 08 రక్షక్ వాహనాల ఎర్పాటు**
**బ్రెక్ డౌన్ అయిన వాహనాల తొలగింపునకు**
**టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు**
**అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు**

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంధర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పోలీస్ వారు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీశైలం శిఖరం వద్ద నుండి వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం, రామయ్య టర్నింగ్ టోల్గేట్, శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో, శ్రీశైలం ముఖద్వారం నుండి సుండిపెంట, లింగాల గట్టు, తెలంగాణ బోర్డర్ వరకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సుమారు



800 మందిని ట్రాఫిక్ నియంత్రణ కొరకు నియమించడం జరిగింది. శ్రీశైలం శిఖరం దగ్గర నుండి శ్రీశైల పరిసర ప్రాంతాలు, తెలంగాణ బోర్డర్ వరకు ట్రాఫిక్ నియంత్రణ కొరకు 08 రక్షక్ వాహనాలు సుమారు 20 బ్లూ కోట్స్ వాహనాలను అనగా సుమారు 40 మంది పోలీస్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహణ కొరకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా నియమించడం జరిగింది. ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 8 డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.



**శ్రీశైలంనకు వచ్చు భక్తులకు పోలీసు వారి సూచనలు**

దోర్నాల నుండి శ్రీశైలం వరకు ఘాట్ రోడ్డు ఉన్న కారణంగా మీరు వాహనాలలో వచ్చినప్పుడు నైపుణ్యం గల డ్రైవర్లను మీ వెంట తీసుకుని రావాలి. భారీ గూడ్స్ వాహనాలు శ్రీశైలం నకు అనుమతించబడవు. ముఖ్యంగా సాక్షి గణపతి రామయ్య టర్నింగ్ ల వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపరాదు. ఔటర్ రింగ్ రోడ్డు యజ్ఞశాల తదితర ప్రాంతాలలో ఆంధ్ర ,తెలంగాణ, కర్ణాటక, ఇతర బస్సులు పార్కింగ్ కొరకు విశాలమైన ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు కొత్త పార్కింగ్ స్థలం నందు కార్లు తేలికపాటి వాహనాలు నిలుపుకొనుటకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటుచేసిన స్థలంలో మాత్రమే మీ వాహనాలను నిలుపుకోవాలి. రోడ్డుకు ఇరువైపులా ఎట్టి పరిస్థితులలో వాహనాలు నిలుపరాదు. ఎవరైనా రోడ్డుపై వాహనాలు నిలిపిన యెడల డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచి వాటిని పోలీస్ టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది.

# నా సోషల్ మీడియా ఖాతాలు మహిళలకు అప్పగిస్తా

వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుదలను మోడీ శ్లాఘిస్తూ, 'మహిళల సాటిలేని ఆ స్ఫూర్తిని మనం వేడుక చేసుకోవాలి, గౌరవించాలి' అని విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఇదే రీతిలో 2020 మార్చి 8న వివిధ రంగాలకు చెందిన ఏడుగురు ప్రముఖ మహిళలకు తన సోషల్ మీడియా ఖాతాలను అప్పగించారు.'ఎక్స్', యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి వేదికల్లో అనేక లక్షల మంది అనుయాయులు ఉన్న మోడీ సోషల్ మీడియాలో అత్యధికంగా అనుయాయులు ఉన్న ప్రపంచ చేతల్లో ఒకరుగా ఉన్నారు. పెరుగుతున్న ఊబకాయం సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కూడా ప్రజలకు ప్రధాని తిరిగి విజ్ఞప్తి చేశారు. భారత్ ఫిట్‌గా, ఆరోగ్యవంతమైన దేశం కావడానికి అది అవసరమని ఆయన ఉద్ఘాటించారు. ప్రధాని మోడీ ఒక పరిశోధన ఫలితాలను ఉటంకిస్తూ, ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారని, వారి సంఖ్య గత కొన్ని సంవత్సరాల్లో రెట్టింపు అయిందని తెలియజేశారు. పిల్లల్లో ఇది నాలుగింతలు కావడం మరింతగా కలవరపరుస్తోందని ఆయన చెప్పారు. నూనె వినియోగాన్ని పది శాతం మేర తగ్గించాలని మోడీ పిలుపుఇచ్చారు.ఆ పని చేయవలసిందిగా పది మందికి తాను విజ్ఞప్తి చేస్తానని ఆయన తెలిపారు. వారు అందుకు ప్రతిగా మరి పది మందికి అటువంటి సవాల్ విసరాలని మోడీ కోరారు. ఊబకాయం నివారణకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలకు నచ్చజెప్పేందుకు ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా సహా ప్రముఖ వ్యక్తులు కొందరి సందేశాలను ప్రధాని ఈ సందర్భంగా వినిపించారు. ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పరిశోధన శాలలు లేదా నక్షత్ర శాలలు సందర్శించడం ద్వారా 'ఒక రోజు సైంటిస్ట్' అయ్యేందుకు ప్రయత్నించవలసిందిగా ప్రజలకు మోడీ తన రేడియో ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు. 'స్పేస్, సైన్స్ వలె భారత్ శీఘ్రంగా పటిష్ఠమైన గుర్తింపు పొందుతున్న మరొక రంగం ఉంది అది ఎఐ అంటే కృత్రిమ మేధ. ఇటీవల నేను భారీ ఎఐ మహాసభలో పాల్గొనేందుకు పారిస్ వెళ్లాను. అక్కడ ఈ రంగంలో భారత ప్రగతిని ప్రపంచం కొనియాడింది.మన దేశంలో ప్రజలు ఇప్పుడు ఎఐని ఎలా వినియోగిస్తున్నారో ఉదాహరణలు కూడా మనం చూస్తున్నాం' అని ఆయన చెప్పారు. బోర్డు పరీక్షలకు హాజరవుతునన విద్యార్థులను 'సంతోషంగా, ఒత్తిడి రహితంగా' ఉండవలసిందని మోడీ కోరారు. కొత్త విధానం 'పరీక్ష పే చర్చా' వివిధ వర్గాల నుంచి అభిమానాన్ని చూరగొన్నదని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం సాగుతున్న చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, ఈ రోజుల్లో సర్వత్రా క్రికెట్ వాతావరణం ద్యోతకం అవుతోందని చెప్పారు. 'క్రికెట్‌లో ఒక సెంచరీ కలిగించే అనుభూతి గురించి మన అందరికీ తెలుసు. కానీ ఈరోజు నేను మీతో క్రికెట్ గురించి మాట్లాడబోవడం లేదు. కానీ అంతరిక్షంలో భారత్ సాధించిన అద్భుత సెంచరీ గురించి మాట్లాడుతున్నాను. క్రితం నెల దేశం ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని తిలకించింది. ఇది కేవలం ఒక సంఖ్య కాదు, ప్రతి రోజు స్పేస్ సైన్స్‌లో కొత్త పుంతలు తొక్కాలన్న మన సంకల్పాన్ని కూడా ఇది ప్రతిబింబిస్తోంది' అని ప్రధాని తెలిపారు. 'మన అంతరిక్ష ప్రస్థానం ఒకింత నింపాదిగా మొదలైంది. ప్రతి అడుగులో సవాళ్లు ఎదురయ్యాయి.
కానీ మన సైంటిస్టులు ముందుకు సాగుతూనే వాటిని అధిగమించారు. క్రమేణా ఈ రోదసి ప్రస్థానంలో మన విజయాల జాబితా నిడివి పెరుగుతూనే ఉన్నది. ప్రయోగ వాహక నౌకల ఉత్పత్తి, చంద్రయాన్, మంగళ్‌యాన్, ఆదిత్య ఎల్1 లేదా ఒక్క రాకెట్‌తో ఏకబిగిని 104 ఉపగ్రహాలను రోదసిలోకి పంపడమనే కనివిని ప్రయోగం వంటివి ఇస్రో విజయాల పరిధి సువిశాలమైనదని చాటుతున్నాయి' అని మోడీ చెప్పారు. గడచిన పది సంవత్సరాల్లోనే ఇతర దేశాల ఉపగ్రహాలు అనేకం సహా సుమారు 460 ఉపగ్రహాలను ప్రయోగించినట్లు ఆయన తెలియజేశారు.

# రేపు నగరపాలకసంస్థలో వినతుల స్వీకరణ




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి23(రిపబ్లిక్ న్యూస్)** సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు

# ఎపిపిఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్






కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)
జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష నిర్వహించే పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు ఆదివారం సందర్శించి, పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి , పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు కర్నూలు పట్టణంలోని కర్నూలు సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ కళాశాలను పరిశీలించారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.పరీక్ష కేంద్రాలలో క్లస్టర్ల వారీగా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మాల్ ప్రాక్టీస్ వంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు చేపట్టామన్నారు. అభ్యర్థులు సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా తనిఖీలు చేపట్టామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష పూర్తయ్యేవరకూ అందరూ అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించామన్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు గ్రూప్ 2 పరీక్షలు ఉన్నాయన్నారు. జిల్లా ఎస్పీ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు తేజమూర్తి, కేశవ రెడ్డి, నాగరాజారావు, పవన్ కుమార్ పాల్గొన్నారు .

# పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి
## రైతన్నలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ.



**ఏలూరు:: ప్రతినిధి ఫిబ్రవరి 23: (రిపబ్లిక్ న్యూస్):** పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో గ్రేడింగ్ పేరుతో రైతులు తెచ్చిన ఆయిల్ పామ్ గెలలు ఏరివేత ఆపించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ, ఆయిల్ పామ్ రైతులు ఎంపీ మహేష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ ను ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏలూరు జిల్లా పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో గ్రేడింగ్ పేరుతో రైతులు తెచ్చిన ఆయిల్ పామ్ గెలలు ఏరివేయడం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఎంపీ మహేష్ కుమార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెదవేగిలో కొత్త ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వ నుంచి మంజూరు చేయించాలని రైతులు ఎంపీ మహేష్ కుమార్ కు విన్నవించారు. తమరు చేసిన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడం వల్ల ఆయిల్ పామ్ గెలల ధర పెరిగి తాము సంతోషంగా ఉన్నామని రైతులు ఎంపీ మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేసిన విధంగానే పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో రికవరీ శాతం పేరుతో రైతుల తెచ్చిన గెలలు గ్రేడింగ్ చేస్తూ పక్కానికి వచ్చిన గెలలు సైతం ఏరివేతను ఆపించడంతో పాటు అత్యాధునిక టెక్నాలజీతో పెదవేగిలో నూతన ఫ్యాక్టరీ ఏర్పాటుకు చొరవ చూపాలని రైతుల కోరారు. అన్నదాతల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# శివ స్వాములకు మజ్జిగ పంపిణీ



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**కర్నూలు నగరంలోని మహమ్మదీయ వర్క్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ ఆధ్వర్యంలో శివ స్వాములకు, భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. నగర శివారులోని పుల్లయ్య కాలేజీ వద్ద శిబిరం ఏర్పాటు చేసుకొని శ్రీశైలం వెళ్లే భక్తులకు, శివ స్వాములకు ఉచితంగా మజ్జిగను అందజేశారు. రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ నాయకత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరికీ సేవ చేయాలన్నదే తమ ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు మన్సూర్ అలీ ఖాన్, తెలుగు యువత కర్నూలు జిల్లా అధ్యక్షుడు అబ్బాస్, మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి రబ్బాని, సభ్యులు మహబూబ్, రమీజ్ బాషా, మునాఫ్, తదితరులు పాల్గొన్నారు,

# ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్ - నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్
## నెల్లూరులో నూతన జిల్లా కమిటీని నియమించడం జరిగింది.






**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** ఫ్లోరెన్స్ నైటెంగిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శాంతి రాజు ఆధ్వర్యంలో ఈరోజు నెల్లూరు లోని నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది . శాంతి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేట్ నర్సస్-నర్సింగ్ స్టూడెంట్స్ సమస్యలు పరిష్కారం కావాలంటే, కనీస వేతనాలు కానీ శ్రమదోపిడీ వంటివి సమస్యలు పరిష్కారం కావాలంటే నర్సింగ్ కౌన్సిల్ పనిచేయాలి. ఎలా అంటే అనేక హాస్పిటల్లో అన్ క్వాలిఫైడ్ నర్సింగ్ ఆఫీసర్ ని పెట్టి మన యొక్క నర్సింగ్ ఆఫీసర్స్ కి అన్యాయం చేస్తున్నారు. జిల్లాలలో అయితే అసలు నర్సింగ్ చదవకుండానే వారితో పని సేవలు చేయిస్తూ నిజమైన నర్సింగ్ ఆఫీసర్స్ కి అనేక అన్యాయాలు చేస్తా ఉన్నాయి. ఈ వ్యవస్థ మారాలి అంటే నర్సింగ్ కౌన్సిల్ ప్రతి హాస్పిటల్లో తనిఖీ చేసి క్వాలిఫైడ్ నర్సింగ్ స్టాఫ్ ఉన్నదా లేదా అనేది చూసుకుంటూ లేకపోతే తగు ఆస్పత్రుల పైన చర్యలు తీసుకోవాలి. కానీ అసలు ఆస్పత్రులలో ఎవరు వర్క్ చేస్తున్నారని కూడా తెలియకుండానే ఈ యొక్క రాష్ట్రంలో అనేక క్వాలిఫై అయినా నర్సింగ్ ఆఫీసర్స్ తీసుకోకుండా, అసలు నర్సింగ్ చదవని వ్యక్తులతోనే సేవలందిస్తా ఉన్నాయి. కాబట్టి నిజమైన నర్సింగ్ ఆఫీసర్స్ కి అన్యాయం జరుగుతోంది. కావున ఈ యొక్క విషయంలో ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలు వైద్య అధికారులు, నర్సింగ్ కౌన్సిల్ వారు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని డిమాండ్ చేస్తున్నాం

అనంతరం నూతన జిల్లా కమిటీని ప్రకటించడం జరిగిందినూతన జిల్లా అధ్యక్షుడిగా కె.ప్రణవ్,జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.హేమంత్,సెక్రెటరీ కె.జానకి రామన్,జాయింట్ సెక్రటరీగా ఎం.నాగమణి, ట్రెజరర్పి. విష్ణు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.డి.అమీర్,ఎస్.గంగాధర్ నియమించడం జరిగింది.

# మార్కెట్లోకి కొత్త విద్యా సంస్థ వ్యాపారమే ధ్యేయంగా
## విద్యాహక్కు చట్టాలని తుంగలో తొక్కుతున్న ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** పర్మిషన్ లేనటువంటి కళాశాల క్లాసుల ఓపెనింగ్ కి ఎగబడి వస్తామని చెప్పిన విద్యాశాఖ అధికారులు పర్మిషన్ లేనటువంటి బన్సల్ క్లాసెస్ పేరుమీద అడ్మిషన్ ఓపెన్ అని పెట్టుకున్న ఇన్చార్జిలపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్ బన్సల్ క్లాసెస్ పై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తాం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలోన సమావేశం నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యాపారమే ధ్యేయంగా సాగిపోతున్నటువంటి విద్యాసంస్థలని కట్టడి చేయటంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అందులో భాగంగానే రాజస్కోట ఆధ్వర్యంలోన ఈరోజు కర్నూలు నగరంలో సెమినార్ పేరు మీద ఓపెన్ అడ్మిషన్ల సమావేశం జరుగుతా ఉందని ఇది చాలా దారుణమైన విషయమని బన్సల్ క్లాసెస్ పేరు మీద ఐఐటి డాక్టరేట్ నీట్ తో పాటు ఎంపీసీ బైపిసి క్లాసులకు కూడా అడ్మిషన్ ఓపెన్ అని పెట్టుకోవడం చట్ట ప్రకారం తప్పని కనీసం బన్సల్ క్లాసెస్ కి సంబంధించి ఎంపీసీ బైపీసీ అడ్మిషన్ల కోసం ఇంటర్మీడియట్ బోర్డు ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదని బిల్డింగ్ కూడా ఇంకా అండర్ కన్స్ట్రక్షన్ లోనే ఉందని అటువంటి బిల్డింగ్ పూర్తి కానీ అండర్ కన్స్ట్రక్షన్ లో ఉన్నటువంటి దాంట్లో అడ్మిషన్లు ఓపెన్ అని పెట్టడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిన తర్వాత అడ్మిషన్లు ఓపెన్ అని చెప్పిన తర్వాతనే అడ్మిషన్ ఓపెన్ చేయాలని కానీ ముందుగానే అడ్మిషన్ ఓపెన్ చేయడం చాలా దారుణమైన విషయమని ఇది తెలిసి కూడా కర్నూల్ ఇంటర్మీడియట్ అధికారులు అదేవిధంగా విద్యాశాఖ అధికారులు వారిపై ఏమాత్రం చర్యలు తీసుకోకుండా ఆ యొక్క క్లాసెస్ లకు సంబంధించి గ్రాండ్ ఓపెనింగ్ ఫంక్షన్లకి మేము వస్తాము మేము వస్తామని తహతహలాడటం చాలా సిగ్గుచేటు అయినటువంటి విషయమని అంతే కాకుండా ఐఐటి నేటికీ సంబంధించి ఏదైనా సెమినార్ పెట్టుకుంటే ఇంటర్ పూర్తి అయినటువంటి విద్యార్థుల తోటి సెమినార్లు పెట్టుకోవాలని కానీ 9వ తరగతి 8వ తరగతి విద్యార్థులను ఆదివారం అని కూడా చూడకుండా కర్నూలు నగరంలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ స్కూల్లో బస్సులు ఎక్కించి మరీ విద్యార్థులని ఈ సెమినార్ కి తరలించడం దుర్మార్గమైనటువంటి విషయమని ఇదే ప్రైవేట్ పాఠశాలలు సెకండ్ సాటర్డే కానీ సండే కానీ విద్యార్థులను క్లాసుల పేరుతో వేధిస్తూ ఉంటారని కానీ ఇటువంటి సెమినార్లకు పంపించడానికి వీరికి ఏం అధికారం ఉంది అని చెప్పేసి ఆయన ప్రశ్నించారు సెమినార్ కి పంపించినటువంటి ప్రతి పాఠశాలలో కూడా ముందస్తు అడ్మిషన్లతో పాటు పాఠ్యపుస్తకాలు కూడా అమ్ముతూ వ్యాపారమే ధ్యేయంగా సాగిపోతున్నటువంటి పాఠశాలలు అని ఆయన మండిపడ్డారు వారితోటే ఆగకుండా అసలు పర్మిషనే లేనటువంటి ఈ యొక్క ఎంపీసీ, బైపిసి, బన్సల్ క్లాసెస్, అనేటువంటి కళాశాల గ్రాండ్ ఓపెనింగ్, అడ్మిషన్లు ఓపెన్ కు ఎలా పంపిస్తారు, అని చెప్పేసి ఆయన ప్రశ్నించారు. అంటే ఇండైరెక్టుగా మరొక వ్యాపార విద్యాసంస్థకు పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థకు వేరే ముందుండి నడిపిస్తున్నట్లు ఉందని ఇటువంటి వ్యాపార విద్యాసంస్థలను తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విద్య శాఖ కమిషనర్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోస్టర్లలో పాంప్లెట్లలో ఎంపీసీం ఐఐటి, బైపిసినీట్ అడ్మిషన్స్ ఓపెన్ అని పెట్టుకుని విద్యార్థులను మోసం చేస్తూ అక్రమ అడ్మిషన్లు చేపించుకుంటున్న బన్సల్ క్లాసెస్ మీద చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆర్.ఐ.వో. చాంబర్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి, సి.అశోక్, సిద్దు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

## నిరుద్యోగులు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి, ఖాకీ పెత్తనం చేస్తే ఖబర్దార్-ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
గ్రూప్ 2 అభ్యర్థులు రోస్టర్ విధానంలో తప్పులను సరిచేసిన తర్వాత పరీక్షలు నిర్వహించాలని మొదటినుంచి పోరాటం చేస్తూ వస్తున్న గత మూడు రోజుల నుండి తీవ్రమైన ఆందోళనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలను నీరు గార్చడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషిచేసి చివరి వరకు మాయమాటలు చెప్పి నమ్మించి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ఒక ప్రకటనలో ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచుతుందని నిరుద్యోగుల పైన ఖాకీ పెత్తనం చేయడానికి ప్రయత్నం చేయడం దురదృష్టకరమని వారు అన్నారు. ఈరోజు పరీక్ష అయిపోయిన సరే ఈ కూటమి ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు. గ్రూప్ 2 అభ్యర్థులు రోస్టర్ పాయింట్ సరిచేయాలని తీవ్రమైన ఆందోళనలు చేసిన చివరి నిమిషం వరకు వారిని మభ్యపెట్టి ఎట్టకెళ్ళకి మోసం చేశారని అన్నారు. అలాగే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని మొదటి సంతకం పెట్టి ఎనిమిది నెలలైనా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా మోసం చేశారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసు పేరుతో కాలయాపన చేసి ఫిజికల్ ఈవెంట్స్ లో కూడా చాలా తప్పుడు తడకలుగా చేసి అభ్యర్థులు కోర్టుల చుట్టూ తిరిగేలాగా ప్రభుత్వ వైఖరి ఉందని తెలిపారు. కావున అడుగడుగునా నిరుద్యోగులకు ఇచ్చిన మాటను తప్పడం మాయ మాటలు చెప్పి మోసం చేయడం తప్ప ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఉక్కు పాదంతో నిరుద్యోగులను అణచివేసి పరీక్ష నిర్వహించడం సరైంది కాదని అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరూ శాసనమండలి ఎన్నికలు జరుగుతున్న గుంటూరు కృష్ణ పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాలకు వెళ్లి తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థులను ఓడించి నిరంతరం మన నిరుద్యోగుల పక్షాన శాసనమండలిలోనూ మనం చేసే ధర్నాలలోనూ ప్రత్యక్షంగా పాల్గొంటున్న ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ శాసనమండలి సభ్యులైన కేఎస్ లక్ష్మణరావు, డివి రాఘవులు నీ భారీ మెజార్టీతో గెలిపించి ఈ మాయ మాటలు చెప్పే ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## ప్రజలకు ఉపయోగపడని 2 కి మీ భారీ మురికి కాలువ ఎవరికోసం?

# కాంట్రాక్టర్ ల కోసమా? కమీషన్లకు కోసమా?

### .కోట్ల ప్రజాధనం వృధా అవుతున్నా.. వైసిపికి చెందిన పాలకవర్గం పట్టించుకోదు..! ప్రతిపక్షం స్పందించదు..!





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్ )** ప్రజలకు అవసరమైన రోడ్లు మురికి కాలువలు నిర్మించాలనే ఆలోచన లేకుండా నేల విడిచి సాము చేస్తున్న అధికారులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల ఇండ్ల ముందు రోడ్లు, కాలువలు నిర్మించి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన నగరపాలక సంస్థ అధికారులు నేల విడిచి సాము చేస్తున్నట్లుగా ప్రజలకు ఉపయోగలేని మురికి కాలువలు నాసిరకం రోడ్లు నిర్మించి రూ. కోట్ల ప్రజాధనం వృధా చేస్తా ఉన్నారనీ పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు న్యాయవాది ఆర్ చంద్రశేఖర్, బి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు బి గోరెంట్లప్ప విమర్శించారు. ఈరోజు ఉదయం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం స్థానికులతో రిచ్మండ్ కాలనీ ప్రాంతంలో 60 అడుగులు 100 అడుగుల రోడ్లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడుమూరు రోడ్డు లో రిలయన్స్ గోడౌన్ నుండి రిచ్ మెంట్ కాలనీ మీదుగా 2 కిలోమీటర్ల మేర నిర్మించిన భారీ మురికి కాలువ నిరూపయోగంగా మారిందన్నారు. 8 అడుగుల లోతులో భారీ మురికి కాలువ, 100 అడుగుల విస్తీర్ణంలోని మెటల్ రోడ్డు ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడడం లేదని.. ఈ నిర్మాణాలు కాంట్రాక్టర్ కోసం మా? కమిషన్లకు కక్కృతి పడే వారి కోసమా? అని ప్రశ్నించారు. 2 కిలోమీటర్ల మేర నిర్మించిన కాలువ నిరుపయోగంగా మారింది , మెటల్ రోడ్డు అడుగడుగునా గుంతలు పడి దుమ్ము ధూళితో ప్రజలు నరకం అనుభవిస్తున్నా.. వైసీపీకి చెందిన పాలకవర్గం పట్టించుకోకపోవడం.. ప్రతిపక్షం స్పందించనందున ప్రజాధనం వృధాగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతినగర్ కాలనీలో మురికి కాలువల కోసం 60 లక్షల 15 ఆర్థిక సంఘం నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా.. అధికారులు స్పందించడం లేదని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చిన స్థానికులను కొందరు ఇంజనీర్లు బెదిరిస్తున్నారని ఆరోపించారు. నేల విడిచే సాంగ్ చేస్తున్నట్లుగా వివరిస్తున్న నగరపాలక సంస్థ అధికారులపై తగిన చర్యలు తీసుకొని ప్రజాధనం వృధా కాకుండా.. ప్రజలకు ఉపయోగపడేలా రోడ్లు కాలువలు నిర్మించాలని కోరారు. ఈ పర్యటనలో పి పి ఎస్ ఎస్ నాయకులు ఏ వెంకటేశ్వర్లు, ఎండి యూనుస్, వివిధ కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు ఎన్ పీటర్,టి సూరిబాబు, సోమశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడటంలో కలలు ప్రముఖ పాత్ర

### ఘనంగా ముగింపు నృత్య ఉత్సవాలు



**పాములపాడు, ఫిబ్రవరి 23బీ రిపబ్లిక్ న్యూస్ :** శ్రీశైలంలో శ్రీ మల్లికార్జున భ్రమరాంబికా దేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా 23-2-25వ తేదీన కళారాధనలో శ్రీశైల దేవస్థానం మరియు శ్రీ సాయి నాట్యాంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ నంద్యాల వారి ఆధ్వర్యంలో ముగింపు ఎనిమిదవ జాతీయ మహాశివరాత్రి నృత్య ఉత్సవాలను దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరావు , పబ్లిక్ రిలేషన్స్ అధికారి టి శ్రీనివాసులు, ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ పల్లంశెట్టి సురేష్ మరియు గురువులు లలిత్ కుమార్ గుప్తా , సంతోష్ కుమార్ తమాంగ్ , అంగుష్మెంట్ గుప్తా , అచంట చంద్రశేఖర్ , మహేష్ మంద , రేణుక ప్రభాకర్, శ్రీమతి పద్మావతి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ రిలేషన్స్ అధికారి టి . శ్రీనివాసులు మాట్లాడుతూ అంతరించిపోతున్న నృత్య కళలు అయినా కూచిపూడి , భరతనాట్యం ,ఆంధ్ర నాట్యం , పేరిణి నాట్యం, ఒడిసి నాట్యం మొదలగు కలలను ఆదరించి వాటిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మన అందరిదీ అన్నారు , కలలు సనాతన ధర్మాన్ని కాపాడటంలో కలలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని కాబట్టి మనకున్న 64 కలలను మనం కాపాడుకోవాల్సినదిగా కోరారు , ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కర్ణాటక , తమిళనాడు , పశ్చిమబెంగాల్ మొదలగు రాష్ట్రాల నుండి కూచిపూడి , భరతనాట్యం , పేరుని నాట్యం , ఆంధ్ర నాట్యం , ఒడిసి నాట్యం, జానపదం , గిరిజన నాట్యం కళాకారులు 350 మంది కళాకారులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కే మౌనిక , పద్మావతి , రవికుమార్ రాకేష్ , సత్యనారాయణ రెడ్డి , మణికంఠ , మానస, ప్రసన్న , ప్రముఖ ఛాయాగ్రహకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాటికాపరుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించండని శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరికి వినతి



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి (రిపబ్లిక్ న్యూస్)** స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరుల సమస్యలను మీరైనా అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం ద్వారా నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించే విధంగా కృషి చేయాలని ఎస్ జి కే ఎస్ రాష్ట్ర నాయకులు యం డి ఆనందబాబు కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరిని కోరారు. ఆదివారం కర్నూల్ మండలం పసుపల గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే స్వగృహంలో స్మశానంలో గుంతలుతీసి పూడ్చే, కాల్చే కాటికాపరుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎండి ఆనంద్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ జి కృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగశేషులు, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కళ్యాణ్ తో కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరిని కలిసి వినతి పత్రం ఇవ్వడంతో పాటు సమస్యను వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరతరాలుగా స్మశానంలో వృత్తి నిర్వహిస్తున్న గుంతలు తీసి పూడ్చే వాళ్లను కాల్చే వాళ్లను వృత్తిదారులుగా గుర్తించకపోగా ఇప్పటికీ ప్రభుత్వం దృష్టిలో అది ఒక వృత్తిగా కూడా లేదన్నారు. దళితుల సామాజిక వృత్తిగా ఉన్న ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చించి, వెంటనే వృత్తి గుర్తింపు కార్డులను మంజూరు చేయడంతో పాటు 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలన్నారు. కరోనా కంటే భయంకరమైన వ్యాధులు ప్రబలే చాలీచాలని స్మశానాల్లో, స్థలాలు లేక పాతినచోటే తిరిగి పాతే సందర్భంగా సరిగా పుర్రె కుల్లకముందే చేతులతో ముట్టి బయటేసి తిరిగి పూడ్చాల్సిన పరిస్థితి ఉంటోందన్నారు. అయినా ఎలాంటి బతుకు భద్రత లేదని తెలియజేశారు, ఆరోగ్య బీమా ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించడంతోపాటు, ఆక్రమణకు గురవుతున్న స్మశానాలను రక్షించాలని, జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి గ్రామంలో రెండు ఎకరాల స్మశాన స్థలాన్ని కేటాయించి, కాంపౌండ్ వాల్ నిర్మించి, దారిని ఏర్పాటు చేసి, స్మశానంలో బోరు, షెడ్డును నిర్మించాలన్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో, 75 సంవత్సరాలుగా రాజ్యాంగం అమలవుతున్నా.. నేటికి ఎలాంటి హక్కులకు నోచుకోని వాళ్ళు గానే స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరులు ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రధాన సామాజిక రుగ్మతగా ఉన్న ఈ సమస్యపై అసెంబ్లీ లో చర్చించి పరిష్కారానికి మార్గం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఫిబ్రవరి 28న కాటికాపరుల జిల్లా సదస్సును కర్నూలు లో నిర్వహిస్తున్నామని సదస్సుకు హాజరుకావాలని ఎమ్మెల్యే ను ఆహ్వానించారు.

# రాష్ట్ర హ్యాండ్ బాల్ లో విజేత కర్నూల్ , విశాఖ జట్లు




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు స్పోర్ట్స్ న్యూస్ హ్యాండ్ బాల్ కర్నూల్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న పదవ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళలు, జూనియర్ బాలుర హాండ్ బాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. బాలికల విభాగంలో విశాఖపట్నం జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో వెస్ట్ గోదావరి జట్టు, మూడో స్థానానికి సంయుక్త విజేతలుగా కృష్ణా జిల్లా జట్టు, ప్రకాశం జిల్లా జట్టు నిలిచాయి.జూనియర్ బాలుర విభాగంలో చాంపియన్ కర్నూలు జిల్లా జట్టు నిలువగా, రెండవ స్థానంలో చిత్తూరు జిల్లా జట్టు. మూడవ స్థానంలో శ్రీకాకుళం జిల్లా జట్టు నిలువగా నాలుగవ స్థానంలో ఈస్ట్ గోదావరి జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు,జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి, అంతర్జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు సర్వీసెస్ టీమ్ కోచ్ కాసిం సాహెబ్,రాష్ట్ర టెక్నికల్ కమిటీ సభ్యులు నాగేంద్ర, విజయ్ కుమార్, గోపి, ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, షూటింగ్ బాల సంఘం జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయుడు , వివిధ జిల్లాల కోచ్ మేనేజర్లు. బెస్ట్ ప్లేయర్ మహిళల విభాగంలో వైజాగ్ చెందిన తులసి, జూనియర్ బాయ్స్ బాలుర విభాగంలో కర్నూల్ కి చెందిన రియాజ్ భాషలు ఎంపికయ్యారు.

## అఖిల భారత బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళ భాయ్

### జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య







**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23(రిపబ్లిక్ న్యూస్):**అఖిల భారత దేశ రిజర్వేషన్ల పోరాట సమితి రాష్ట్ర మహిళ విభాగ రాష్ట్ర అధ్యక్షాలుగా చంద్రకళ బాయిని నియమిస్తున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య తెలిపారు. బిర్లా కాంపౌండ్ శశికాంత్ ప్లాజా లోని బీసీ సంఘం కార్యాలయంలో చంద్రకళ బాయ్ నియమిస్తున్నట్లు నియమిస్తున్నట్లు బత్తుల లక్ష్మీకాంతయ్య నియామక పత్రం అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ జనాభా ఎంత ఉందో సరైన లెక్కలు లేవన్నారు బిసి కుల ధన నను లెక్కించి ఏ కులం ఎంత ఉందో రాష్ట్రం అంతా లెక్క తేల్చాలన్నారు బీసీలను రాజ్యాంగపరంగా దక్కాల్సిన వాటా చేస్తున్నారని దక్కడం లేదన్నారు బీసీలు ఓట్లు వేసే యంత్రాలు కాకుండా పాలకులుగా మారినప్పుడే నిజమైన స్వాతంత్రం బీసీలకు లభించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కెపి అకిరం చంద్రశేఖర యాదవ్, నిర్మల, హనీ హర్ష రెడ్డి,ధనుంజయ ఆచారి, అయ్యన్న యాదవ్ ,సంపంగి, మల్లయ్య వడ్డే, లక్ష్మన్న ,ఆనంద్ ,భక్తుల రవి ,హేమరి గౌడ్, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## శివ దీక్షాపరులకు అన్నదానము లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23(రిపబ్లిక్ న్యూస్):** ఈరోజు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు శ్రీ ఎస్ వి మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథి పాల్గొన్నారు నగరంలోని నగరేశ్వర స్వామి దేవాలయంలో శ్రీశైల శివ దీక్ష పరులు కి వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత రెడ్డి ఆద్వర్యం లో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నగరేశ్వర స్వామి దేవాలయంలో గత 25 గత సంవత్సరాల నుంచి శివమాల ధరించిన శివ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమైన విషయమని ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని గత 25సంవత్సరాల నుంచి ఏర్పాటు చేయడం కైలాసనాధుడి కృపా కటాక్షాలు శివ దీక్షాపరుల సేవా సమితికి ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు.

## కర్నూలు లో బన్సల్ క్లాసెస్ ప్రారంభం




**కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి23 (రిపబ్లిక్ న్యూస్):** బన్సల్ క్లాసెస్ అడ్మిషన్లు కర్నూలు లో ప్రారంభం అయ్యాయని మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ బన్సల్ తెలిపారు. కర్నూలు లోని శ్రీలక్ష్మి కళ్యాణ మండపంలో బన్సల్ క్లాసెస్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమీర్ బన్సల్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐఐటీ, జేఈఈ, నీట్ పరీక్షలకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో ఏవిధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామో అదే తరహాలో కర్నూలు లో శిక్షణ ఇస్తామని వారు తెలిపారు. కర్నూలు లోని ప్రకాష్ నగర్ లో తమ బ్రాంచ్ ఉందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు తెలిపారు. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ తరగతుల త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు.

## కష్టపడి పని చేసే వారిని వైయస్సార్సీపి పార్టీ గుర్తిస్తుంది

### ఎస్ వి మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు ఉమ్మడి కర్నూల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలుఎస్వీ విజయ మనోహరి స్వగృహమునందు ఇటీవల కర్నూలు నగర వైఎస్ఆర్సిపి పార్టీ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులుగా నియమించబడ్డ జి అశోక కుమార్ ఎస్ వి స్వగృహం నందు ఎస్ వి దంపతుల ను ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజా కంటక నిర్ణయాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదిని భవిష్యత్తు వైఎస్ఆర్సిపి పార్టీ దేనిని, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపడకుండా ప్రజా సమస్యలను గుర్తించుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులను కలవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి అండగా నిలవాలని కోరారు. కార్యకర్తలకు తాను అండగా ఉంటాను అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త ను తాను గుర్తుంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్వీ యూత్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యంగ్ స్టార్స్ ఫుట్ బాల్ పోటీ ప్రారంభం



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక గవర్నమెంట్ డిగ్రీ ఫర్ మెన్ కాలేజీలో ప్రారంభమైన ఫుట్బాల్ గ్రాస్రూట్ లెవెల్ టోర్నమెంట్ పోటీలు దాదాపుగా 150 మంది క్రీడాకారులు క్రీడాకారులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డివిఆర్ సాయి గోపాల్ గారు పాల్గొని క్రీడాకారులకు ఫుట్బాల్ ప్రాముఖ్యత గురించి ఆయన తెలియజేశారు అదేవిధంగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ గారు వెంకటేశ్వర్లు పాల్గొని ఫుట్బాల్ ఆడటం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కర్నూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్ర శాంతి గారు విద్యార్థులు చక్కగా కష్టపడి గుడ్ మార్నింగ్ ప్రతినిత్యం ఆడి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె కొనియాడారు కార్యక్రమంలో కర్నూల్ డిస్టిక్ ఫుట్బాల్ ప్రెసిడెంట్ ముప్ప రాజశేఖర్ గారు పాల్గొని క్రీడాకారులకు ఆయన క్రీడల్లో పాల్గొనడం వల్ల చక్కటి క్రమశిక్షణ అలవర్చుకుని జీవితంలో మంచి స్థాయికి వెళ్తారని అని ఆయన తెలియజేశారు అదేవిధంగా ఫుట్బాల్లో దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కర్నూల్ డిస్టిక్ ఫుట్బాల్ సెక్రటరీ వై శ్రీనివాసులు గారు పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫర్మేంట్ డిగ్రీ కాలేజ్ పిఈడి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు లక్ష ఫుట్బాల్ కూర్చే బ్రహ్మకుమార్ గారు పాల్ విజయ్ కుమార్ భాష శంకర్ నారీ మహేష్ సుదర్శన్ రెడ్డి జగదీష్ పాల్గొన్నారు.

# దోర్నాల ఆర్డిటి సంస్థ నుండి తుమ్మలూరు గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేసిన నవ్యాంధ్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేఎన్వి. ప్రభాకర్






పాములపాడు ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):- నవ్యాంధ్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు- కేయన్ వీ.ప్రభాకర్ ఆధ్వర్యంలో తుమ్మలూరు గ్రామానికి చెందిన చాంద్ భాష బాస్కర్ రెడ్డి లకు దోర్నాల ఆర్డిటి సంస్థ నుండి రెండు (ట్రై సైకిల్స్) మూడు చక్రాల సైకిళ్లు ఇప్పించినందుకు, వారు ప్రభాకర్ కి మరియు ఆర్డిటి సంస్థ వారికి దన్యవాదములు తెలియజేశారు.గత సంవత్సరం ఆగష్టు-27వ తేదిన క్యాంపు నిర్వహించడంజరిగింది. ఈ క్యాంప్ కి దోర్నాల ఆర్డిటి సంస్థ డాక్టర్స్ మనోజ్, పాల్ లు వారిని పరిశీలించి, అన్ని రకాలుగా అర్హులైన వారి పేర్లు నమోదు చేసుకొని, పాములపాడు మండలంలోని,తుమ్మలూరు గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి,చాంద్ భాష లకు మూడు చక్రాల సైకిళ్లు ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. నవ్యాంధ్ర వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేయన్ వీ..ప్రభాకర్ దోర్నాల ఆర్డిటి సంస్థ వారితో మాట్లాడి సైకిళ్లు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల ఆర్డిటి సంస్థ వారికి నవ్యాంధ్ర వికలాంగుల సంక్షేమ సంఘం తరపున కెఎన్వి. ప్రభాకర్, చాంద్ బాషా, భాస్కర్ రెడ్డి, తదితరులు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# పాణ్యం మండలం లోని ఆధ్య వైన్స్ లో షార్ట్ సర్క్యూట్



**పాణ్యం ,ప్రతినిధి ఫిబ్రవరి,23,ప్రజా రిపబ్లిక్ న్యూస్:** నంద్యాల జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవి కుమార్ వారి ఆదేశాల మేరకు నంద్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది తో కలిసి పాణ్యం మండలం లో ఆధ్య వైన్స్ లో నిన్న రాత్రి 11.45 %ాવી% కు షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాదం ను పాణ్యం పోలీస్ ఎస్ ఐ తో కలిసి పరిశీలించడం జరిగింది. మొత్తం షార్ట్ సర్క్యూట్ వలన షాపు అంతా పూర్తిగా దగ్ధం అయింది మరియు ఈ ప్రమాదం వలన మొత్తం షుమారు 34 లక్షలు ఆస్థి నష్టం జరిగిందని ఒక అంచనా కు రావడం జరిగింది. జరిగిన ఈ సంఘటన ను పై అధికారుల ధ్రుష్టి కి కూడా తీసుకెళ్ళటం జరిగింది. జి, కృష్ణ మూర్తి, స్టేషన్ హౌస్ ఆఫీసర్, పి& ఈ స్టేషన్, నంద్యాల.

# అస్పృశ్యతకు వ్యతిరేకం సత్ గాడ్గే బాబా




**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ నగర కమిటీ ఆధ్వర్యంలో సబ్ గాడ్గే బాబు గారి 146వ జయంతి పురస్కరించుకొని ఈరోజు సంఘం జిల్లా కార్యాలయం వీరనారి ఐలమ్మ ఆఫీసులో సి న్యూ సిటీ కార్యదర్శి సి శేషాద్రి అధ్యక్షతన జరిగింది. ముందుగా గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని షేంగావ్ అనే చిన్న పల్లెటూరులో కులవృత్తి చేసుకొని జీవించే రజక కుటుంబంలో 1876 ఫిబ్రవరి 23న జన్మించిన దేబుజి ఝింగ్రాజీ జనోర్కర్ కాల గమనంలో గాడ్గే బాబా అయ్యారు. ఈయన బాల్యం పేదలకు కష్టాలతో మొదలైంది లౌకిక బంధాలను వదిలి సన్యాసిగా మారాక బిచ్చమెత్తితే కుప్పలు తిప్పలుగా వచ్చిన డబ్బులు ఒక పైసా కూడా తనకోసం గాడ్గే బాబా ఖర్చు పెట్టుకో లేదు చివరివరకు పూరిపాక లోనే జీవించారు చిరిగిన బట్టలు ధరించారు 1956 డిసెంబర్ 20న మరణించే వరకు అసాధారణమైన బాబాగా అనితర సాధ్యమైన జీవనం గడిపారు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. బాబాలను దేవా దూతలుగా చూసే మనువాదులకు భారతదేశంలో నచ్చని ఒకే ఒక బాబా గాడ్గే బాబా వినడానికి ఆశ్చర్యంగా ఉన్న ఇది నిజం మనిషిని మనిషిగా గౌరవించని మనుధర్మం శాస్త్రాన్ని అడ్డం పెట్టుకొని శూద్రులకు అతి సూద్రులకు విద్యను దూరం చేసే స్వర్గ నరకాలు పాప పుణ్యాలు పునర్జన్మలు కర్మ సిద్ధాంతాలు ఆచార సంప్రదాయాలు కులము కట్టుబాట్ల పేరుతో ప్రజల బానిస భావజాలాన్ని పెంపొందించి ప్రజల బానిస భావజాలాన్ని శ్రమను దోచుకునే బతుకే మనువాదులు కర్మభూమిలో కులం మతం ఎప్పటికీ ఉండాలని కోరుకునే సనాతన వాదులు సంఘ సంస్కర్తగా గాడ్గే బాబా సామాజిక సేవని ఏనాడు మనసారా అంగీకరించలేదు మార్గం మార్గదర్శకమైన గాడ్గే బాబా జీవితాన్ని దేశానికి చెప్పేందుకు ప్రయత్నం చేయలేదు.ఓల్డ్ సిటీ కార్యదర్శి సి హేచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మూఢనమ్మకాలకు జంతు బలులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసిన వారు చదువు మాత్రమే మనుషుల్లో పేదరికం అసమానతల్ని రూపుమాపే మార్గమని నమ్మారు ఊరు ఊరు తిరిగి బిచ్చమెత్తి సేకరించిన డబ్బుతో ఆ సృష్టిలు శూద్రులు మహిళల కోసం 141 పాఠశాలలు కట్టి అక్షర జ్యోతులు వెలిగించారు పేదలకు అన్న సత్రాలు హాస్పిటల్స్ పశు వులకు గోరక్షత కేంద్రాలు నిర్మించిన గాడ్గేబాబా పట్ల మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞత ప్రేమ ఉన్నాయి బాబా నిర్మించిన పాఠశాలలో కులమతాలకు అతీతంగా ఇప్పటికీ అందరికీ ప్రవేశం ఉంది. తన జీవితంలో ఎదురైన అనేక అనుభవాలు అవమానాల నేపథ్యంలో నోరూరి తిరిగి మనిషి అయిన మొదట ఆ ఊరిలో విధులన్నిటిని చేపురుతో శుభ్రం చేసేవారు ఆ తర్వాత తన ప్రసంగాల ద్వారా ప్రజల అజ్ఞానాన్ని తొలగించారు దేవుడు పేరుతో జరిగే మూఢనమ్మకాలవల్ల కలిగే నష్టాల గురించి ఆయన ప్రజలకు చెప్పేవారు ఆయన తన ఉపన్యాసాల ద్వారా దొంగిలించవద్దు వడ్డీ వ్యాపారుల నుండి రుణాలు తీసుకోవద్దు మద్యానికి మాంసానికి బానిసలుగా మారవద్దు దేవుడు పేరుతో జంతువులను చంపొద్దు కులవ్యక్ష పాటించవద్దు దేవుడు రాత్రి విగ్రహంలో లేడు మనలోనే ఉన్నాడని సామాన్యుల మనసులో ముద్రించడానికి ప్రయత్నించారు ఈ సమావేశంలో న్యూ సిటీ అధ్యక్షుడు రాముడు ఎల్లయ్య కర్రెన్న చందు నెట్టికంటయ్య శ్రీను మద్దిలేటి వీరేష్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శివుడు సర్వాంతర్యామి

పరమేశ్వరుడు గుడి లోనే కాదు. అంతటా అన్ని రూపాలలోనూ దర్శనమిస్తారని... ఏ రూపంతో ఉన్నాపూజించవచ్చని ధూర్జటి మహాకవి శ్రీకాళహస్తీశ్వర శతకంలో వివరించడం జరిగింది..

## పద్యం

*నిన్నే రూపముగా భజింతు మదిలో,*
*నీ రూపుమోకాలో స్త్రీ*
*చన్నో కుంచమో,మేకపెంటియొ యీ*
*సందేహముల్మాన్పి నా*
*కన్నార న్భవదీయమూర్తి సుగణా*
*కారంబుగా జూపవే*
*చిన్నీరేజ విహారం మత్తమధుపా*
*శ్రీ కాళహస్తీశ్వరా!!*

పరమేశ్వరా! నిన్ను మనసులో ఏ రూపంలో ధ్యానింతును.. నీ రూపము మోకాలి చిప్పవలెనుండునా ? స్త్రీ స్థనము వలె నుండునా? కుంచెలోనుండునా..?మేక పెంపిక వంటిదా? నాయీ అనుమానాలు తీర్చమని... నీ రూపము చూపమని శివునిధూర్జటి వేడుకొనెను..

కృష్ణుడి ఒకసారి అర్జునుని పరీక్షించదలచి, శివుని పూజించుట కై గుడికి పోతున్న అతనిని ఆపి శివుడు ప్రతిచోటా ఉన్నాడు. నీవు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. గుళ్ళూ గోపురాలు తిరగాల్సిన పనిలేదు అని చెప్పాడు. అర్జునుడు నీవు చెప్పినట్లే చేయుదును ఇప్పుడు ఎక్కడ పూజించాలి అని అడగగా కృష్ణుడు.. మోకాలి చిప్పను చూడు, శివలింగా కారముగా ఉన్నది, దీనిని పూజించవలెను, అర్జునుడు అట్లే పూజించెను. ఇక్కడ పరమాత్ముడు సర్వాంతర్యామిని ఎక్కడైనా ఉన్నాడని తెలుస్తుంది..



శివ భక్తుడు ఒకరోజు శివరాత్రి నాడు వేశ్యతో గడుపుతూ. శివరాత్రి గుర్తురాగా, ఆ వేశ్య చన్నునే శివలింగము గా భావించి పూజించెను. అది అట్లా శివలింగముగా మారిపోయినదట. ఆచంటేశ్వరుడు పశ్చిమగోదావరి జిల్లాలో ఆచంటి అను గ్రామములో ఉన్నాడు. పరమాత్ముడు మన శరీరంలోనే ఉన్నాడని. అతని కోసం వెతకాల్సిన పనిలేదని చెప్పడం జరిగింది.

ఒక వర్తకుడు ధాన్యము కొలుచుటకు ఉపయోగించే,కుంచమునే శివలింగము గా భావించి పూజించు చుండెను, తోటివారు అలా చేయడం మంచిది కాదు అన్నను వారి మాట వినలేదు. వారులోకి పోయి చూడగా కొంచెము శివలింగము గా మారిపోయినది.

అతడు కుంచేశ్వరుడు.. మనము ఏ వస్తువు లో భగవంతుని చూస్తామో ఆ వస్తువులలో ఆయన దర్శనమిస్తాడు. ప్రతి వస్తువులోనూ భగవద్ధర్శనమే ప్రతి ప్రాణిలో భగవద్ధర్శనమే..

భక్తుడైన గొల్ల పిల్లవాడు శివుని పూజించుటకు లింగము లేదని బాధపడుతుండగా ఒక బ్రాహ్మణుడు మేక పెంటికయే శివలింగం అని చెప్పాను. ఆ పిల్లవాడు భక్తితో దాన్ని పూజించగా,పరమేశ్వరుని కుర్రవాని పేరుతో కోటేశ్వరుడు అయ్యెను.. భక్తితో ఎవరు ఏ రూపంలో కొలిచినా భగవంతుడు ప్రత్యక్షమైతాడన్నది పరమ సత్యము..

భక్తులు దైవదర్శనం కోసం గుళ్ళూ గోపురాలు తిరుగుతూ ఉంటారు.. భగవంతుడు అంతటా ఉన్నాడు. అన్ని రూపాలలోనూ దర్శనమిస్తాడు. అన్ని స్థలాలలో ను ఉన్నాడు.

"ఇందుగలడు దందు లేడని
సందేహము వలదుశచక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రణివింటే"

అన్న పోతన గారి పద్యం భగవత్ తత్వానికి మంచి నిదర్శనంగా చెప్పవచ్చు..

భగవంతుడు సర్వాంతర్యామి, ప్రతి జీవిలోనూ దర్శనమిస్తాడు కాబట్టి శివానిగ్రహం అని చోట్ల ఉంటుంది.

**కొప్పుల ప్రసాద్**
**రచయిత నంద్యాల**
**9885066235**

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 27 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహబంధం



**అదిలాబాద్ జిల్లా బ్యూరో**
**ఫిబ్రవరి 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇచ్చోడ 27 సంవత్సరాల తర్వాత ఆపూర్వ కలయిక తీపి జ్ఞాపకాలను స్థానిక అభినందన్ గార్డెన్ లో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.. 1997-1998 విద్యా సంవత్సరం నాటి పూర్వ విద్యార్థులు 27 ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదికగా గత నెల రోజుల నుంచి మిత్రులందరికీ ఒకరినొకరు పరిచయం చేసుకొని ఈ కార్యక్రమం నిర్వహించినారు అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు... చదువు అనంతరం వివిధ ప్రాంతాల స్థిరపడిన వారు ఒక రోజు ముందుగానే ఇచ్చోడకి చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు సంతోషం సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గతానికి ఇప్పటికీ పాఠశాల ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వీరికి భోదించిన ఉపాధ్యాయులు జీవన్ రెడ్డి, మోహన్ రావు సార్ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుమలత,సిందూర, అపర్ణ, సుజాత, వెంకట్ రావు, బోజ రెడ్డి విజయ్, శ్యాం తదితరులు పాల్గొన్నారు



# మహాభారతంతో ముడిపడిన గుండ్ల బ్రహ్మేశ్వరం

## కొలిచిన వారికి కొంగుబంగారంగా గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి

### అశ్వత్థామ ప్రతిష్టించిన ప్రాచీన శివలింగం
### మహాశివరాత్రి పర్వదినం రోజునే స్వామివారి దర్శనం





**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా నల్లమల అభయారణ్యంలో వెలసిన శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర ఆలయం మహాభారతంకు ముడిపడి ఉంది. ప్రకృతి రమణీయతల మధ్య నల్లమల అడవుల్లో ప్రకృతి అందాలు వెదజల్లే జలపాతాలు, జంతు జాలాలు, నీటి ఊటలతో కనువిందు చేసే నల్లమల అడవిలో సముద్రమట్టానికి 10 48 మీటర్ల ఎత్తులో ఉన్న గుండ్ల బ్రహ్మేశ్వరం శిఖరం పైన వెలసిన ఈ క్షేత్రం వెలసి ఉంది.గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం చాలా విశిష్టమైనది. ఈ గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయ ప్రాంతం నుండే గుండ్లకమ్మ నది జన్మించి ప్రకాశం జిల్లాలో ప్రవహిస్తున్నది. ప్రస్తుతం ఈ నల్లమల అడవిని నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం



గుర్తించింది.నల్లమల్ల అడవిని ప్రభుత్వం వన్యప్రాణులు పులుల సంరక్షణ కేంద్రంగా పరిరక్షించడం జరుగుతుంది. దీంతో స్వామివారి దర్శనం కోసం వెళ్లాలంటే అటవి శాఖ అనుమతి తప్పనిసరి.గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని మొట్టమొదటిగా అటవీ శాఖ కన్జర్వేటర్ గా పనిచేస్తున్న స్వర్గీయ చోనీరు సంజప్ప , రేంజ్ అధికారి స్వర్గీయ నారాయణ రంగస్వామి, స్వర్గీయ ఆవులపాటి పెద్ద పుల్లయ్య 1946వ సంవత్సరం ఈ ఆలయాన్ని గుర్తించినట్లు పెద్దలు చెప్పుకుంటారు. చెట్లతీగలతో కప్పి ఉన్న ఆలయాన్ని శుభ్రపరిచి మహా శివరాత్రి జరపడం జరిగింది. 1956లో స్వామివారి ఉత్సవ విగ్రహాలను స్వర్గీయ ప్రగాఢ నారాయణ, స్వర్గీయ వాల్మీకి లింగన్న, చలం వెంకటప్ప, ప్రకాశం జిల్లా పాపినేని పల్లె గ్రామస్తులు కర్ణం కోటేశ్వరరావు, ఆలయానికి నంది వాహనం, సింహవాహనం సమర్పించడం జరిగింది. అప్పటి నుండి ఈ దేవాలయం ప్రతిఏటా మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుతం ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణకు అటవీ అధికారులు అనుమతినిచ్చారు. దీనికి తోడు దాతల సహకారం కూడా ఆలయ అభివృద్ధికి అవసరం ఉంది. ఇలాంటి క్రమంలో నంద్యాలలో ప్రసిద్ధిగాంచిన ఆర్జియం విద్యాసంస్థల అధినేత మిద్దె శాంతి రాముడు తనయుడు మిద్దె శివరాం, మిద్దె రఘురాంలు గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అంతేకాకుండా

### 26 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26వ తేదీన బుధవారం రుద్రాభిషేకం, రుద్ర హెూమం, బిల్వార్చనలు, రాజా రాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన, స్వామివారి ఉత్సవము వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్షేత్రానికి వచ్చే భక్తుల కాలక్షేపం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 27వ తేదీ గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు శుభోదయం కార్యక్రమంలో పార్వతీ పరమేశ్వర కల్లానోత్సవం, వసంతోత్సవం.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాటులో దాతల సహకారం ఉన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

### ముడిపడి ఉన్న మహాభారతం

మహాభారత కురుక్షేత్ర సంగ్రామం అనంతరం ద్వాపరయుగ చిరంజీవి గురు పుత్రుడు అశ్వద్ధామ దుర్యోధన చక్రవర్తికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం పాండవ వంశ నిర్మూలన క్రమంలో ఉప పాండవ శిశు హత్య జరిగింది. మహా పంచ పాతకం పాప పరిహారార్థం కోసం శ్రీకృష్ణ పరమాత్మ ఆదేశానుసారం గుండ్లకమ్మ నది జన్మస్థానమైన గుండ్ల బ్రహ్మేశ్వరం వద్ద మహా ఘోర తపస్సు చేసి ఇక్కడ శివలింగం ప్రతిష్టించినట్లు ఇక్కడి శిలా శాసనాలు చెబుతున్నాయి. ఇలాంటి విషయాలను చాళుక్యుల కాలంలో ఈ క్షేత్రం ప్రసిద్ధి పొందిందని శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి.ఈ క్షేత్రంలో శ్రీ బ్రహ్మేశ్వరుని కోవెలలో రాజరాజేశ్వరి అమ్మవారు అశ్వద్ధామ వీరభద్ర స్వామి ఆంజనేయస్వామి నవగ్రహాలు పూజలందుకుంటున్నవి. నల్లమలకి కారణ్యంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుంటే పాపాలు పరిహారమై పునీతులు అవుతారని భక్తుల నమ్మకం.

### అటవీ శాఖ నియమ నిబంధనలను భక్తులు పాటించాలి

నల్లమల అభయారణ్యంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించే భక్తులు నారాయణపురం నుండి కొండ మొత్త వరకు ట్రాక్టర్లో వెళ్లి అక్కడి నుండి కాలినడకన వెళ్లే భక్తులు అటవీ శాఖ నియమ నిబంధనలను పాటించాలని అటవ అధికారులు సూచించారు. చెట్లకు వన్యప్రాణులకు ఎలాంటి హాని కలిగించాలని అడవిలోకి వెళ్లేటప్పుడు భక్తులు అగ్గిపెట్టెలు బీడీలు ప్లాస్టిక్ వస్తువులు మద్యం తీసుకువెళ్లరాదని భక్తిశ్రద్ధలతో అడవిలో నుండి ప్రయాణించి గుంపులు గుంపులుగా వెళ్లి అటవీశాఖ సూచించిన విధంగానే దేవుని దర్శించుకుని పునీతులు కావాలని తెలియజేయడం జరిగింది.



### ఈ క్షేత్రం ఎటు వెళ్లిన 42 కిలోమీటర్లు

గుండ్ల బ్రహ్మేశ్వరం వెళ్లే భక్తులు నంద్యాల జిల్లాలోని వెలుగోడు నుంచి వెళ్ళవచ్చు. మహానంది మండలం చలమా, ప్రకాశం జిల్లా దిగువమెట్ట, పాపినేని పల్లె నుంచి క్షేత్రానికి చేరుకోవచ్చు.కానీ ఈ క్షేత్రం అడవిలో ఎటు వెళ్లిన 42 కిలోమీటర్లు ఉంటుంది. అయితే అటవీ అధికారులు డికో మెట్ట నుంచి లారీలు జీపులు వంటి వాహనాలు వెళ్లేందుకు రహదారి ఏర్పరచుకున్నారు. కాగా బండి ఆత్మకూరు మండలం నారాయణపురం క్షేత్రానికి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కొండ వరకుగుండ్ల బ్రహ్మేశ్వర ఆలయ కమిటీ సభ్యులు నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాల ప్రజల సహకారంతో భక్తులను కొండ మొత్త వరకు ఉచిత వాహన సదుపాయం కల్పిస్తారు. ఎక్కడి నుంచి 10 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ క్షేత్రానికి వెళ్లాల్సి ఉంటుంది.క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం నారాయణపురం వద్ద అల్పాహారంతో భోజన సదుపాయం కల్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# నా నంద్యాల జిల్లా అభివృద్ధి చెందేలా ఆ దేవుళ్ళు దీవించాలని కోరుతూ శ్రీశైలం పాదయాత్ర

**వేలాది మంది అనుచరులతో కాలినడకన శ్రీశైలం బయలుదేరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**మూడు గంటల ఆలస్యంగా సాగుతున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాదయాత్ర**

**రాత్రికి భీమునికొలనులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బస.**



నంద్యాల, ఫిబ్రవరి 23, రిపబ్లిక్ న్యూస్ :: ఓం నమఃశివాయ, హార హార మహాదేవ శంభో శంకర, మమ్ము చేదుకో మల్లన్న అంటూ నల్లమల అరణ్యంలో ఓంకార నినాదాలతో మారు మ్రోగుతూ వేలాది మంది అనుచరులు, భక్తులు ఆధ్యాత్మిక ఆనందోత్సవాల మధ్య నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రహ్మోత్సవాలలో శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు నల్లమల అభయారణ్యంలో సుమారు 50 కిలోమీటర్ల దూరం కాలినడక పాదయాత్ర చేపట్టారు. ఆదివారం ఉదయం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ మల్లేశ్వరస్వామీ ఆలయంలో విశేష పూజలు నిర్వహించి పాదయాత్ర మొదలుపెట్టారు. వెంకటాపురం గ్రామ పెద్దలు, శివాలయం అర్చకులు ఎంపీ శబరికి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం గోసాయికట్ట శ్రీ వీరాంజనేయస్వామికి విశేష పూజలు చేసి, ముర్తుజావలి దర్గాలో దువా సమర్పించి పాదయాత్రగా నాగలూటి చెంచు గూడెం పాఠశాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అక్కడి నుంచి నాగలూటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి పెద్ద దేవలాపురం భక్త బృందం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని రెడ్డి రాజులు నిర్మించిన తాపలు ( రాతి మెట్ల మార్గం) ద్వారా శ్రీశైలంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కాలినడకన సాయంత్రం 4 గంటలకు పెచ్చేరువు చెంచు గూడెం కు ఎంపీ శబరి పాదయాత్ర సాగింది. వేలాది మంది భక్తులు, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు, మన తెలుగు భక్తులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో ఫోటోలు, సెల్ఫీలకు అడవిలో పోటీ పడడం, ప్రభుత్వం కాలినడకన శ్రీశైలం వచ్చే భక్తులకు చేసిన ఏర్పాట్లు పరిశీలిస్తూ, చెంచు మహిళలు, గూడెం



పెద్దలతో వారి సమస్య లు తెలుసుకుంటూ ఎంపీడాక్టర్ బైరెడ్డి శబరి కాలినడక ప్రయాణం ఆలస్యంగా సాగుతోంది. దీంతో ఆదివారం రాత్రి నల్లమల అరణ్యం భీమునికొలనులోనే ఎంపీ తో పాటు నడచి వచ్చిన వందలాది మంది భక్తులు సేద తీరనున్నారు. సోమవారం ఉదయం శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను ధూళిదర్శనం చేసుకొనున్నారు.

# నల్లమల అడవిలో శ్రీశైలం కాలినడక భక్తులకు ప్రభుత్వం, దాతల సేవలు భేష్

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .**



నంద్యాల, ఫిబ్రవరి 23, రిపబ్లిక్ న్యూస్ :: భూకైలాసంగా విరాజిల్లుతూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దర్శించుకునేందుకు వందల కిలోమీటర్లు దూరం కాలినడకన నల్లమల అరణ్యం గుండా భక్తులు వస్తున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నల్లమల అరణ్యంలోని పెచ్చేరువు చెంచుగూడెంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కాలినడక భక్తులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కాలినడకన నల్లమల అరణ్యం గుండా శ్రీశైలం పుణ్య క్షేత్రం వచ్చే భక్తులకు ప్రభుత్వం, దాతలు అందిస్తున్న అన్ని సేవలు మెరుగ్గా ఉన్నాయని, అడవిలో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా నంద్యాల జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆహారం, వైద్యం, తాగునీరు, అందుబాటులో అంబులెన్సు సదుపాయం అందిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అన్నిశాఖ అధికారులు సమన్వయం ముందుకు సాగుతున్నారని ఎంపీ శబరి వివరించారు. పెచ్చేరువులో దాతల అన్నదానం కేంద్రాలు, ప్రభుత్వ మెడికల్ క్యాంపులు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ, శ్రీశైల శివ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సందర్శించి, స్వయాన డాక్టర్ అయినా ఎంపీ శబరి ఉచిత మెడికల్ క్యాంపులో కాలినడకన పెచ్చేరువు చేరుకున్న భక్తులకు వైద్య సేవలు అందించారు. దాతలు ఏర్పాటు చేసిన అన్నదానం కేంద్రంలోనే ఎంపీ శబరి భోజనం చేసి భక్తులు అందుతున్న నాణ్యమైన ఆహారాన్ని పరిశీలించారు.

# మహా శివరాత్రికి ఓంకారం ముస్తాబు

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 23, (రిపబ్లిక్ న్యూస్):– నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అధికారులు ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ ద్వీపలంకరణ చేసి మిరమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో సిద్దేశ్వర స్వామి ఆలయం జిగేల్ మంటుంది. క్షేత్రంలో రేపటి నుంచి జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగప్రసాద్ ఆలయానికి ఈ విధమైన అలంకరణ చేయించారు. కాగా క్షేత్రంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి సదుపాయాలను కల్పిస్తున్నట్లు ఈవో తెలిపారు.



ప్రత్యేక విద్యుత్ ద్వీపలంకరణ ఓంకార ఆలయం



# త్రిషతోనే కాదు ఆమె కుమార్తెతోనూ సినిమా స్కూల్‌కు వెళ్తా

సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిషతోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. చెన్నైలో తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కమల్ హాసన్, త్రిష పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'థగ్‌లైఫ్' మూవీలో కమల్‌తో కలిసి నటించిన అనుభవంపై త్రిష స్పందిస్తూ.. 'థగ్‌లైఫ్' చిత్రంలో నటించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నా అన్నారు. కమల్ హాసన్ వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, ఆయనతో కలిసి ఒక పాఠశాలకు వెళ్ళిన అనుభూతిని పొందానని త్రిష చెప్పారు. ఆ స్కూల్‌లో అనేక విషయాలు తెలుసుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్పందిస్తూ.. 'నిజమే.. నేను త్రిషతో కలిసి స్కూల్‌కు వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు నేర్చుకున్నాం. గురుస్థానం అనేది నాకొద్దు. అది దివంగత కే బాలచందర్‌తోనే ఉండిపోనివ్వండి' అన్నారు. తాను ఎల్లవేళలా ఒక విద్యార్థిగానే ఉండేందుకు ఇష్టపడతానని, త్రిషతో కలిసి స్కూలుకు వెళ్ళా నని కమల్ చెప్పారు. ఆ తరువాత ఆమె కుమార్తెతో కూడా పాఠశాలకు వెళతానని అన్నారు. సినిమా అనేది చాలా పెద్దదని, తాను 5వ తరగతి వరకు మాత్రమే నేర్పించగలనని వ్యాఖ్యానించారు. పీహెచ్‌డీ స్థాయికి నేను నేర్పించలేనని, ఆ స్థాయిలో నేను నేర్చుకోలేదని అన్నారు. సినిమా అనేది అనేక విషయాల సమ్మేళనమని పేర్కొన్నారు.

# 'మజాకా' ట్రైలర్‌లో పీపుల్స్ స్టార్.. తప్పు సరిచేసుకున్న సందీప్

త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్ రీతూ వర్మ జంటగా నటిస్తున్న చిత్రం 'మజాకా'. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం శివరాత్రి కానుకగా ఈ నెల 26న విడుదల కానుంది. అయితే, తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. నేను లోకల్,హలో గురు ప్రేమకోసమే,సినిమా చూపిస్త మావ ,ధమాకా వంటి సినిమాలతో దర్శకుడిగా త్రినాథరావుకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ఆయన నుంచి మజాకా మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో మంచి అంచనాలే ఉన్నాయి. తాజాగా విడుదలైన మజాకా ట్రైలర్ టైటిల్ కార్డ్‌లో హీరో సందీప్ కిషన్‌కు 'పీపుల్స్ స్టార్' అనే ట్యాగ్‌లైన్ చేర్చారు. పీపుల్స్ స్టార్ అంటే ఎవరికైనా వెంటనే గుర్తుకొచ్చే పేరు ఆర్. నారాయణమూర్తి అని తెలిసిందే. దీంతో ఈ విషయంపై పలు అభ్యంతరాలు రావడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆర్ . నారాయణమూర్తికి పీపుల్స్ స్టార్ ట్యాగ్ లైన్ ఉన్న విషయం తనకు తెలియదని సందీప్ కిషన్ వివరణ ఇచ్చారు. తనకు ట్యాగ్ లైన్స్‌తో ఎలాంటి పనిలేదన్నారు. వాటిని పెద్దగా పట్టించుకోనని తెలిపారు. అయితే, నారాయమూర్తి సినిమాలు చాలా బాగుంటాయని, ఆయనకు తాను కూడా అభిమానినని పేర్కొన్నారు. మజాకా సినిమా కోసం పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్‌ను తాను పెట్టుకోలేదు. నిర్మాత అనిల్ సుంకర పెట్టారని సందీప్ కిషన్ వివరణ ఇచ్చారు. మజాకా చిత్రంలో సందీప్ కిషన్ - రావు రమేశ్ తండ్రీ తనయుల పాత్రల్లో సందడి చేయనున్నారు. తనయుడు ఒక అమ్మాయితో.. తండ్రి మరో అమ్మాయితో ప్రేమలో పడటం.. సరదాగా సాగే జీవితాల్లో వారికి వచ్చిన సమస్య ఏమిటి? దానిని వారెలా అధిగమించారు? అనే అంశాలతో ఈ సినిమా రూపొందుకున్నట్లు తెలుస్తోంది.






# సమ్మర్ కే జాతకం చెబుతానంటున్న సారంగపాణి

శ్రీదేవి మూవీస్ పతాకంపై సీనియర్ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'సారంగపాణి జాతకం' మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో ప్రియదర్శి రూప కొడవాయూర్ జంటగా నటించారు. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' ట్రెండ్ అవుతున్నాయి. అలానే టీజర్ కు మంచి స్పందన లభిస్తోంది. 'జెంటిల్ మన్, సమ్మోహనం' చిత్రాల దర్వాత శ్రీదేవి మూవీస్ బ్యానర్ లో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న మూడో చిత్రమిది. ఈ సినిమాను వేసవి కానుకగా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తాజాగా తెలిపారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని, డబ్బింగ్ తో పాటు ఇతర పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం తుదిదశకు చేరుకుందని తెలిపారు. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు ఈ సినిమా జవాబు ఇస్తుందని, ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు ఇందులో ఉంటాయని మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.



### ఆ స్టార్ హీరోతో 20 నిమిషాల సీన్..

# డెబ్బక్ కెరీర్ మారిపోయింది

యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ లో చిన్న చిన్న సినిమాల్లో కథానాయికగా నటించి మెప్పించింది. ఇండస్ట్రీలోకి వచ్చిన పదేళ్లకు హీరోయిన్ గా సరైన బ్రేక్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ తో కలిసి చేసిన ఓ 20 నిమిషాల సీన్ ఆమె కెరీర్ ను మలుపు తిప్పింది. దీంతో పాన్ ఇండియా లెవల్లో ఆమె పేరు మారుమోగింది. ప్రస్తుతం ఆమె బీటౌన్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ త్రిప్తి డిమ్రీ. 2023లో విడుదలైన యానిమల్ సినిమాతో ఈ ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యానిమల్ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాలో రణబీర్, త్రిప్తి డిమ్రీ మధ్య వచ్చే సీన్ ఎంత సంచలనం సృష్టించిందో చెప్పక్కర్లేదు. దీంతో ఆమె పేరు మారుమోగింది. ఈరోజు త్రిప్తి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ తారలు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఉత్తరాఖండ్‌లోని ఒక చిన్న గ్రామానికి చెందిన తృప్తి ఢిల్లీలో చదువుకుంది. చిన్నప్పటి నుంచి ఆమెకు యాక్టింగ్ అంటే చాలా ఇష్టం. తృప్తి యూట్యూబ్ సృష్టికర్త అని, 'విప్రా డైలాగ్స్' ఛానెల్‌లో పలు ప్రకటనలలో నటించింది. యూట్యూబ్‌లో తన అనుభవాల తర్వాత, ఆమె మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఆమె 'యానిమల్' చిత్రంలో బాబీ డియోల్ సోదరుడిగా నటించిన సౌరభ్ సచ్‌దేవా నుండి నటన పాఠాలు నేర్చుకుంది. ఆమె 2017 లో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. సన్నీ డియోల్, బాబీ డియోల్ చిత్రం 'పోస్టర్ బాయ్స్' చిత్రంతో గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత లైలా మజ్ను, బుల్బుల్, కాలా చిత్రాలతో మరింత ఫేమస్ అయ్యింది. యానిమల్ సినిమా ఆమె కెరీర్ మలుపు తిప్పింది. ఇటీవలే భూల్ భూలయ్యా 3 చిత్రంలో నటించింది.



# సంకల్ప స్కీం కింద కుట్టు మిషన్ల పంపిణీ

## -ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకోండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**సునిపెంట/నంద్యాల 23, రిపబ్లిక్ న్యూస్ :-**
గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో వాటన్నింటినీ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం యూత్ ట్రైనింగ్ సెంటర్ సున్నిపెంటలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, శ్రీశైలం ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఐటీడీఏ పరిధిలోని మూడు జిల్లాల (ప్రకాశం, నంద్యాల, పల్నాడు) చెంచు గిరిజనులకు సంకల్ప్ స్కీం కింద పంపిణీ చేసే పరికరాల కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, ఐటీడీఏ పీవో శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉన్న గిరిజన తండాలలోని చెంచు గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు





సంకల్ప్ స్కీం కింద కుట్టుమిషన్ శిక్షణ పూర్తి అయిన 30 మంది మహిళలకు కుట్టు మిషన్ కిట్లను అందిస్తున్నామన్నారు. అలాగే పౌష్టిక ఆహార లోపం ఉన్న గిరిజనులకు ఫుడ్ బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మహానంది చెంచుగూడెంలోని 17 మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ వ్యవసాయ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. చెంచు గిరిజనులు బియ్యం ఇతర ఆహార పదార్థాలు నిల్వ చేసుకునేందుకు డబ్బాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి పథంలో నడిచేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం వినియోగించుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రతి చెంచుగూడెంలోని విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయకుండా కొనసాగించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను చదివిస్తే వృద్ధిలోకి వస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చెంచు గిరిజనులకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐ.టి.డి.ఓ పిఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అనంత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే,



జాయింట్ కలెక్టర్ చెంచు గిరిజనులకు కుట్టు మిషన్లు, వ్యవసాయ భూముల పట్టాలు, బియ్యము తదితర పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్ కుమార్, పీహెచ్ఓ ధనుంజయ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, చెంచు గిరిజన కో-ఆపరేటివ్ డైరెక్టర్ అంజయ్య, మూడు జిల్లాలచెంచు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భక్తుల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**శ్రీశైలం/నంద్యాల, 23 ఫిబ్రవరి, రిపబ్లిక్ న్యూస్ :-**
సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. ఆదివారం శ్రీశైలంలోని హఠకేశ్వరం, కైలాస ద్వారం, కమాండ్ కంట్రోల్ రూమ్, పారిశుధ్యం, 30 పడకల ఆసుపత్రి, మెడికల్ వైద్య శిబిరాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి పరిశీలించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హఠకేశ్వరం, కైలాస ద్వారం సమీపాలలో పాదయాత్ర ద్వారా వస్తున్న భక్తులను పరామర్శిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడక దారిలో మెడికల్ క్యాంపులు ఎలా నడుస్తున్నాయి, ఉచితంగా భోజనాలు అందిస్తున్నారా, త్రాగునీటి సదుపాయం ఎలా ఉన్నాయనే విషయాలను భక్తులను అడిగి తెలుసుకున్నారు. నడక దారిలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొన్నారా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, కల్పించిన సౌకర్యాలపై ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం శ్రీశైల దేవస్థాన



కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలిస్తూ కంట్రోల్ రూమ్ ఎలా పనిచేస్తుంది, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఎలా కోఆర్డినేట్ చేసుకొని సమస్యను పరిష్కరిస్తున్నారు తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి 30 పడకల ఆసుపత్రిని పరిశీలించి నడుచుకుంటూ వచ్చి హాస్పిటల్లో చేరిన పేషంట్లను పరామర్శిస్తూ ఆరోగ్యం ఎలా ఉందని అడుగుతూ ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. 11 జోన్లుగా విభజించిన శ్రీశైల క్షేత్రం అంతటా పారిశు





ద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## శ్రీశైలం నుండి పిజిఆర్ఎస్ లో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 23, రిపబ్లిక్ న్యూస్ :-
నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా నేడు ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.లిశ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, అలాగే శ్రీశైలంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఉన్న నేపథ్యంలో శ్రీశైల కార్య స్థానం నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. శివరాత్రి మహోత్సవాల విధుల నిర్వహణ అధికారులు తప్ప మిగిలిన అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఉదయం 9-30 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.లిఅలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# రాష్ట్ర గవర్నర్ శ్రీశైల పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 23, రిపబ్లిక్ న్యూస్ :-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24, 25 వ తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం సున్నిపెంట హెలిపాడ్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.
లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24, 25 వ తేదీలలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శ్రీశైలం విచ్చేస్తున్న సందర్భంగా పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిద్ధం చేసిన సున్నిపెంట హెలిప్యాడ్ మైదానాన్ని కలెక్టర్



పరిశీలిస్తూ చుట్టూ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని ఆర్ అండ్ బి, అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ వెంట మంచి కండిషన్ గల వాహనాలను ఏర్పాటు చేయాలని జిల్లా రవాణా అధికారులను ఆదేశించారు. భ్రమరాంబా అతిథిగృహంలో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర గవర్నరుకు వసతి, అల్పాహారం, తేనీరు, భోజనం తదితర ఏర్పాట్లను చేయాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారికి సూచించారు. కాన్వాయ్ వెంట, దేవస్థాన పరిధిలో అగ్నిమాపక వాహనాలు, సిబ్బందితో సహ సిద్ధంగా ఉంచుకోవాలని అగ్నిమాపక సిబ్బందిని ఆదేశించారు. హెలిప్యాడ్ సమీపంలో మెడికల్ క్యాంప్, అంబులెన్స్, కార్డియాలజిస్ట్ తో పాటు నైపుణ్యం గల డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలని డిఎం అండ్ హెచ్.ఓ, డిసిహెచ్ ఎస్, నంద్యాల సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ను కలెక్టర్ ఆదేశించారు.
రాష్ట్ర గవర్నరు పర్యటించే ప్రదేశాలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపిఎస్పిడిసిఎల్ వారిని కలెక్టర్ ఆదేశించారు. ఆహారపదార్థాలలో కలుషితం లేకుండా పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ేవస్థానములో సంప్రదాయాను అనుసరించి రాష్ట్ర గవర్నరకు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామి వార్ల దర్శనాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారివారిని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రశాంతంగా 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలు

**పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం మంది అభ్యర్థులు హాజరు.**

**పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం మంది అభ్యర్థులు హాజరు.**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలోని 30 కేంద్రాలలో ఏపీపీఎస్సీ గ్రూప్-2పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.ఆదివారం ఉదయం కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డు సెయింట్ జోసెఫ్ కాలేజీ లో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- 2పరీక్షల తీరును జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పరిశీలించారు,స్థానిక ఏ క్యాంప్ మాంటే సోరి స్కూల్ మరియు ఇందిరాగాంధీ స్మారక నగరపాలక ఉన్నత పాఠశాల లలో నిర్వహిస్తున్న ఏపీపిఎస్సి గ్రూప్- 2 పరీక్షల తీరును జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10.00 గంటల నుంచి 12:30 గంటల వరకు,గ్రూప్- 2 పరీక్షలు, పేపర్ -2 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5 .30 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఉదయం జరిగిన గ్రూప్- 2 పరీక్షలు పేపర్ -1 పరీక్షకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 8693 మంది అభ్యర్థులు హాజరైనారు అని అన్నారు.మధ్యాహ్నం 3.00 నుండి 5 .30 వరకు పేపర్-2 పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేపర్ -2 పరీక్షలకు 9993 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 8678 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు అని అన్నారు.పేపర్ -1 పరీక్షకు 86.99 శాతం అభ్యర్థులు, పేపర్-2 పరీక్షలకు 86.84.శాతం అభ్యర్థులు హాజరైనారని తెలిపారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా, ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని కలెక్టర్ తెలిపారు.

# గద్వాల సుధా మనోహర్ కు డాక్టరేట్

**నంద్యాల ఫిబ్రవరి 23 (రిపబ్లిక్ న్యూస్):**
సీనియర్ పాత్రికేయుడు, కవి ,ప్రవచనకర్త, సామాజిక సేవకులు గద్వాల రామకృష్ణ తనయుడు గద్వాల సుధా మనోహర్ కు అమెరికాకు చెందిన కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ నుండి వ్యాపార నాయకత్వం కృత్రిమ మేధస్సు యంత్ర అభ్యాసము మరియు డిజిటల్ పరివర్తనలో డాక్టరేట్ ప్రధానం చేశారు. కాలిఫోర్నియా పబ్లిక్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ప్రొఫెసర్ డాక్టర్ రఘునాథ పరాక, హై కమిషనర్ ఒమన్ ఎంబసీ, అండ్ ట్రే ఇట్ కమిషనర్ గల్ఫ్ కంట్రీస్ ,6 స్టేట్ యూనివర్సిటీ ఎక్స్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కె ఎస్ రానా లు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సుధా మనోహర్ కు అందించారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో సామాన్య



కుటుంబంలో పుట్టిన ఎంతో కష్టపడి ఉన్నత విద్యాభ్యాసం చేసి విదేశీ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం ఎంతో ప్రశంసనీయమని పట్టణంలోని ప్రముఖులు అభినందనలు తెలిపారు



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com